


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 339 | కర్నూలు | మంగళవారం, 23 ఏప్రిల్ 2024

పేజీలు 09 | వెల రూ. 5.00

Published fro | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad






# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు
- బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి
- 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్థానం
- 62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు

2

పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. - శ్రీచక్ర, విజయవాడ

## కేరళలో బర్డ్‌ఫ్లూ కలకలం

- అప్రమత్తం అయిన ప్రభుత్వం
- కోళ్ల దిగుమతులపై ఆంక్షలు

**తిరువనంతపురం,ఏప్రిల్ 22(శ్రీచక్ర):**



కేరళ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ స్వైర విహారం చేస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే వాహనాలపై నిఘా వేశారు. ముఖ్యంగా కేరళ నుంచి కోళ్ళ దానా, కోళ్ళ ఉత్పత్తులు, కోడిమాంసం, కోడిగుడ్లు వంటివి సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారు. కేరళ రాష్ట్రంలోని ఆలప్పూళా జిల్లాలోని కుట్టనాడులో బర్డ్‌ఫ్లూ కేసులు వెలుగు చూశాయి. ఈ కేసులు వచ్చిన కిలోమీటరు దూరంలోని కోళ్ళఫారాల్లో కోళ్ళతో పాటు కోళ్ళ ఉత్పత్తులను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేరళ రాష్ట్ర సరిహద్దులకు ఆనుకునివున్న గ్రామాల్లో నిఘా పెట్టారు. ఇందులో భాగంగా రెండు రాష్ట్రాల మధ్య ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కేరళ నుంచి రాష్ట్రంలోకి ప్రవేశించే సరకు రవాణా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కేరళ నుంచి రాష్ట్రానికి వచ్చే అన్ని రకాల కోళ్ళ ఉత్పత్తులను తిప్పి పంపుతున్నారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ కేసులు ప్రబలకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే, కూరగాయలు, ఇతర కిరాణా సరకులతో వచ్చే వాహనాలను కూడా తనిఖీ చేస్తున్నారు. ఈ వాహనాల టైర్లకు క్లోరిన్ డై ఆక్సైడ్ అనే రసాయనాన్ని పిచికారి చేస్తున్నారు. ఇందుకోసం ఒక పశుసంవర్ధక శాఖ అధికారి, ఒక అసిస్టెంట్, క్రిమి సంహారిణి పిచికారి చేసే ఇద్దరు సిబ్బంది సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద 24 గంటల పాటు నిత్యం విధుల్లో ఉంటున్నారు. కేరళ నుంచి కన్నియాకుమారికి వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు వీలుగా కుమరి జిల్లా సరిహద్దుల్లో కూడా ప్రత్యేక చెక్ పోస్టులను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. పడందాలుమూడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో గట్టి నిఘా పెట్టారు. ఇక్కడ మూడు బృందాలుగా పశుసంవర్ధక శాఖ అధికారులు డ్యూటీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో కోళ్ళపరిశ్రమకు పెట్టింది పేరైన నామక్కల్‌లోని కోళ్ళఫారాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అన్ని కోళ్ళఫారాల వద్ద క్రిమిసంహార మందులను పిచికారి చేస్తున్నారు. ఈ ఒక్క జిల్లాలోనే దాదాపు ఆరు కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ఈ కోళ్ళఫారాలకు దాణా తీసుకొచ్చే వాహనాల టైర్లకు క్రిమి సంహార మందు పిచికారి చేసిన తర్వాతే లోనికి అనుమతిస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఒక్క బర్డ్‌ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదని కోళ్ళఫారం యజమానులు అభిప్రాయపడుతున్నారు.

# చెల్లికి వాటా ఇవ్వాలి.. అప్పు ఇవ్వడం ఏంటి

**వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**

**కర్నూల్,ఏప్రిల్22(శ్రీచక్ర) :**

తన సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దంపతులు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డికి అప్పు ఇవ్వడం ఏపీలో హాట్ టాపిక్ అయింది. దీనిపై కాంగ్రెస్ కడప ఎంపీ అభ్యర్థి షర్మిల మాట్లాడుతూ.. జగన్ నాకు అప్పు ఇచ్చారు.. ఆ విషయం నేను అఫిడవిట్ లో చేర్చానని క్లారిటీ ఇచ్చారు. కర్నూల్ జిల్లాలో న్యాయ యాత్ర కొనసాగిస్తున్న వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. 'సమాజంలో చెల్లెలికి ఏ అన్న అయినా వాట ఇవ్వాలి. అది ఆడబిడ్డ హక్కు.. ఆడబిడ్డకు ఇవ్వాల్సిన హక్కు అన్నకు ఉంది. ఇది సహజంగా అందరూ పాటిస్తారు. కానీ కొందరు వ్యక్తులు చెల్లెళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తి వాటాను తమ వాటాగా భావిస్తారు. తామేదో చెల్లెళ్ళకు గిఫ్ట్ గా ఇస్తున్నామని బిల్డప్ ఇస్తారు. ఒక్క కొసరు ఇచ్చి అదికూడా అప్పు ఇచ్చినట్లు కొందరు చూపిస్తారు. ఈ విషయం కుటుంబానికి, దేవుడికి తెలుసు ' అని ఆస్తిలో వాటా ఇవ్వకపోవడం, అఫిడవిట్ లో పేర్కొన్న అప్పులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'వివేకా పర్సనల్ లైఫ్ ను తప్పుగా చూపిస్తున్నారని, ఇది దారుణమన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న నాయకుడు వివేకా. ఆయన సేవలు మీరు వాడుకున్నారు. అప్పుడు లేని పర్సనల్ లైఫ్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని వైసీపీ నేతల్ని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రచారం కోసం వివేకా హత్య ను వాడుతున్నాం అనేది కరెక్ట్ కాదు' అన్నారు. నిందితులకు శిక్ష పడితే ఎవరూ రోడ్ల మీదకు వచ్చే వాళ్ళం కాదు. సోదరి సునీత రోడ్ల మీదకు వచ్చి న్యాయం కోసం కొంగుచాపేది కాదు. చిన్నాన్న వివేకా హత్య కేసు నిందితులు, హత్య చేయించిన వాళ్ళు ఒకే దగ్గర ఉన్నారు అని సీబీఐ స్పష్టంగా చెప్పింది. గూగుల్ మ్యాప్స్ అన్ని అవినాష్ రెడ్డి ఇంట్లోనే చూపుతున్నాయి. ఫోన్ కాల్స్ రికార్డ్స్ ఉన్నాయి. హత్యకు సంబంధించి డబ్బు లావాదేవీలు జరిగాయి. అన్ని ఆధారాలు అఃవి దగ్గర ఉన్నాయి. సీబీఐ చెప్తేనే నాకు హత్య ఎవరు చేశారు అనే విషయం తెలిసింది. అవినాష్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళు చేశారు అని సీబీఐ చెప్పలేదు. హత్య చేయించింది వాళ్ళే కాబట్టి అన్ని ఆధారాలు వాళ్ళే అని చెప్తున్నాయి. చిన్నాన్న వివేకా హత్యతో సునీత కుమిలిపోతోంది. ఇది ఆస్తుల కోసం కాదు.. పదవుల కోసం చేస్తున్న పోరాటం కాదని వైఎస్ షర్మిల అన్నారు. బాబాయ్ వివేకాను గొడ్డలితో దారుణంగా నరికి చంపి, హత్యను మభ్య పెట్టాలి అని చూస్తున్నారని తెగించి న్యాయం కోసం నిలబడ్డాం అన్నారు. రేపు మాకైనా, మా పిల్లలకు అయినా ఏమవుతుందో తెలియదు అంటూ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. న్యాయం కోసం మొండిగా పోరాటం చేస్తున్నాం, నాకు చంద్రబాబు తో అవసరం లేదన్నారు. నేను వైఎస్ఆర్ బిడ్డను, వేరొకరి స్పీచ్ పట్టుకొని చదవాల్సిన అవసరం లేదన్నారు.



# సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం

- అత్యాచార బాలిక గర్భ విచ్ఛిత్తికి అనుమతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్22(శ్రీచక్ర):**

అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతించింది. దీనిని 'అసాధారణ' కేసుగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. విస్తృత అధికారాలను ఉపయోగించుకుని తీర్పు వెలువరించింది. మహారాష్ట్రకు చెందిన 14 ఏళ్ల బాలిక లైంగిక దాడికి గురై గర్భం దాల్చింది. కాస్త ఆలస్యంగా ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి బాంబే హైకోర్టును ఆశ్రయించింది. తన కుమార్తె 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఈ నెల ఆరంభంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గర్భవిచ్ఛిత్తికి నిరాకరించింది. ప్రస్తుతం ఆమె ప్రెగ్నెన్సీ చివరి త్రైమాసికంలో ఉందని.. ఇప్పుడు విచ్ఛిత్తి చేస్తే పూర్తిగా రూపుదిద్దుకున్న పిండస్థ శిశువు జన్మించే అవకాశముందని అభిప్రాయపడింది. ఈ మేరకు బాలిక తల్లి పిటిషన్‌ను ఏప్రిల్ 4వ తేదీన కొట్టేసింది. ఈ తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ముంబయిలోని సియాన్ ఆసుపత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో చెప్పాలని సూచించింది. దీనిపై మెడికల్ బోర్డు న్యాయస్థానానికి నివేదిక సమర్పించింది. 'ఈ సమయంలో గర్భవిచ్ఛిత్తితో కొంత ప్రమాదం ఉన్నప్పటికీ.. కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించ డం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది' అని ఆ నివేదికలో పేర్కొంది. దీన్ని పరిశీలించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతినిచ్చింది. ఈ కేసులో బాధితురాలికి సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్య పరంగా గర్భవిచ్ఛిత్తి చేయాలని సియాన్ ఆసుపత్రి డీన్ ఆదేశించింది.సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్నవారు, అత్యాచారా బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంది. ఆ సమయం దాటితే న్యాయస్థానం అనుమతి తప్పనిసరి.



# మోడీ ఛరిష్మాను నమ్ముకున్న బిజెపి

- 12 సీట్లు గెలుస్తామన్న ధీమాలు రాష్ట్ర నేతలు
- దక్షిణాదిలో తెలంగాణపై దృష్టి పెట్టిన అగ్రనాయకత్వం

హైదరాబాద్, ఏప్రిల్22(శ్రీచక్ర) :



తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో పది నుంచి 12 స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోంది. మోడీ ఛరిష్మాతో 12 సీట్లు సాధిస్తామని రాష్ట్ర బిజెపి నేతలు బలంగా నమ్ముతున్నారు. అన్నింటికీ నమో అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అగ్ర నేతలు తెలంగాణలో ప్రచారానికి ప్రధాన్యత ఇవ్వబోతున్నారు. ఈ మేరకు ఆయా స్థానాలు గెలిచేందుకు ఉన్న అవకాశాలు, అక్కడ అనుసరించాల్సిన వ్యూహాలపైనా రాష్ట్ర నాయకులకు పార్టీ అగ్రనాయకత్వం దిశా, నిర్ధేశం చేసింది. క్షేత్రస్థాయిలో తమకు సానుకూలంగా ఉన్న అంశాలను మరింత బలోపేతం చేసుకోవడంతోపాటు ముఖ్య నేతల ప్రచారం కూడా తోడైతే విజయం సాధించడం సులభమవు తుందన్న భావనను ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అందుకు అనుగుణంగానే ఆ పార్టీ అగ్ర నేతలు రాష్ట్ర పర్యటనకు క్యూ కడుతున్నారు. పార్టీ ప్రచారానికే కాకుండా ముఖ్య నేతలు నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కూడా కొందరు కేంద్ర మంత్రులు, జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశాలు ఉన్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే దక్షిణాదిలో ప్రధానంగా తెలంగాణలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి సారించింది. ఇప్పటికే తెలంగాణలోని కీలక నేతలు ఆయా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర అగ్ర నాయకులు కూడా తెలంగాణలో ప్రచారానికి రానున్నారు. ముఖ్య నాయకుల ప్రచారంతో జోరు పెంచేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నెల 25న నామినేషన్ల దాఖలు గడవు ముగియనున్ననేపథ్యంలో పలువురు జాతీయ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ప్రచారానికి వస్తున్నారు. ఈ నెల 25న బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా వరంగల్‌తోపాటు మరో మూడు చోట్ల ఆయన ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశం కానున్నారు. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీ పరంగా నిర్వహిస్తున్న ప్రచారం, ప్రజలకు చేరవయ్యేందుకు అమలు చేస్తున్న కార్యాచరణ, పోలింగ్ బూత్ స్థాయిల్లో జరుగుతున్న కృషి, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలను ఆయన రాష్ట్ర ముఖ్య నేతలతో ఆయన సమీక్షించనున్నారు. ఇదే విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడించారు. అమిత్ షాతోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ కూడా ఆది, పార్టీ ఎన్నిలకు సిద్ధమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన సమీక్షించనున్నట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలోని పలు పార్లమెంట్ స్థానాల పరిధిలో ప్రచారాన్ని నిర్వహించేందుకు ప్రధాని మోదీ కూడా రానున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. ఈ నెలాఖరులో గానీ, మే మొదటి వారంలోగానీ పర్యటనకు రానున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రధాని మోదీ ఇప్పటికే ఒకసారి ప్రచారానికి వచ్చారు. మలి విడత ప్రచారానికి రానున్న ప్రధాని మోదీ మూడు నాలుగు సభలతోపాటు రోడ్ షోల్లో పాల్గొంటారని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రధాని పాల్గొననున్న సభలు, రోడ్ షోలకు సంబంధించిన వివరాలను పార్టీ నాయకత్వం ఖరారు చేయాల్సి ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా ఈ నెలాఖరు లేదా మే పదో తేదీలోగా రాష్ట్రానికి వస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# పోస్టల బ్యాలెట్ గడవువు 26 వరకు పొడిగింపు

- రాష్ట్ర ఎన్నికల అధికారి మీన వెల్లడి

అమరావతి, ఏప్రిల్22(శ్రీచక్ర) :

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వారి పోస్టల్ బ్యాలెట్ ఫారమ్ నెంబరు 12ను సమర్పించే తేదీని ఈ నెల 26 వరకు పొడిగించినట్లు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 22 వరకు పోస్టల్ బ్యాలెట్ సమర్పించేందుకు చివరి తేదీ అనే ప్రచారంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటి వరకు చాలా మందికి పోస్టల్ బ్యాలెట్లు అందక పోవడం, ఏ జిల్లాలో ఓటు వేయాలో లేదా ఏ నియోజకవర్గంలో సమర్పించాలో తెలియక చాలా మంది ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో సిఇఒ ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తుంటే అక్కడే ఫారం-12ను పూర్తి చేసి, అక్కడే సమర్పించాల్సి ఉంటుంది. ఇతర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఫస్ట్ సెంట్రల్ ఎక్స్ఛేంజ్‌ను ఈ నెల 28న సచివాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. ఎక్స్ఛేంజ్-2 ఓటు వేయని పోస్టల్ బ్యాలెట్లు మే 3న, మే 8న ఫెసిలిటేషన్ సెంటర్‌లో సమర్పించాల్సి ఉంటుంది. ఉపయోగించని బ్యాలెట్లు, మిగిలిపోయిన వాటిని మే 10న వెలగపూడిలోని కలెక్టర్ల సమావేశం హాలులో నోడల్ అధికారులకు అప్పజెప్పి రసీదులు తీసుకోవాల్సి ఉంటుందని సిఇఒ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 8లోపు ఓటు హక్కు వినియోగించుకోని వారు తర్వాత ఓటు హక్కును వినియోగించుకునే హక్కు ఉండదని పేర్కొన్నారు. అన్ని బ్యాలెట్ పేపర్లు అనెగ్జర్-6తో సహా వాటిని స్టాం÷-రగ్ రూమ్స్‌లో భద్రపరచాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# ఏపీ టెన్త్ ఫలితాలు విడుదల

- ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదు
- బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణతతో బాలికల పైచేయి
- 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమస్థానం
- 62.47 శాతంతో చివరి స్థానంలో నిలిచిన కర్నూలు

విజయవాడ, ఏప్రిల్22(శ్రీచక్ర) :

పదోతరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఎపి విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ విడుదల చేశారు. ఫలితాలను వెబ్ సైట్‌లో చూడొచ్చు. ఏపీ పదో తరగతి ఫలితాల్లో 86.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత వివరాలను విద్యా కమిషనర్ సురేష్ కుమార్ వివరించారు. బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.32 శాతం పాసయ్యారు. 2,803 పాఠశాలలు శతశాతం.. 17 స్కూళ్లలో సున్నా ఉత్తీర్ణత నమోదైంది. 96.37 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో నిలవగా.. 62.47 శాతంతో కర్నూలు చివరి స్థానం దక్కించుకుంది. ఏపీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 96.72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 94.56, ఆశ్రమ పాఠశాలల్లో 90.13 శాతం, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో 88.96 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 89.64 శాతం, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 79.38 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో 80.01 శాతం, మున్సిపల్ హైస్కూళ్లలో 75.42 శాతం విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలల్లో 74.40 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఫలితాల్లో 69.26 శాతం ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు. 11.87 శాతం సెకండ్ క్లాస్, 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో పాసయ్యారు. మే 24 నుంచి జూన్ 3 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. రేపటి నుంచి ఆన్‌లైన్‌లోనే రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 4 రోజుల్లో అధికారిక వెబ్‌సైట్ నుంచి మెమోలు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. పదో తరగతి పరీక్షలను మార్చి 18 నుంచి 30 వరకు నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు దాదాపు 6.3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 86.69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షలకు




దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 6.16 లక్షలు, గతేడాది ఫెయిలై రీ ఎన్‌రోల్ అయిన విద్యార్థులు లక్షకుపైగా ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3743 పరీక్షా కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు నిర్వహించారు. ఇకపోతే రెసిడెన్షియల్ 98.43 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ బీసీ వెల్ఫేర్ స్కూళ్లలో 98. 40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ మోడల్ స్కూళ్లలో 92.88 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సోషల్ వెల్ఫేర్ 98.45 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆశ్రమ స్కూళ్ల 90.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లు 89.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏప్రిల్ 20తో మూల్యాంకనం పూర్తయింది. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 24 నుంచి జూన్ 3 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

# అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసిన తెదేపా అభ్యర్థి కాకర్ల సురేష్..!







- వేలాదిమంది అభిమానుల సమక్షంలో అభివాదం తెలుపుతూ నడిచిన కాకర్ల సురేష్..!
- ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేస్తా..!
- విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు, ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు..!
- అభిమానులను ఉద్దేశించి మాట్లాడిన కాకర్ల సురేష్..!
- ఉదయగిరి కొండంత అభిమానాన్ని చాటిన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు..!

ఉదయగిరి, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :

ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ సోమవారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేశారు. అతిరథ మహారథులు వెంట నడువగా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ఉదయగిరి కొండంత అభిమానాన్ని చాటగా అందరికీ అభివాదం చేస్తూ కాకర్ల సురేష్ ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నుండి ఉదయగిరి వరకు ప్రచార రథంపై అభిమానులకు అభివాదం చేస్తూ ర్యాలీగా బయలుదేరి వెళ్లి ఏబీఎం సభ ప్రాంగణం నుండి జన సందోహం నడుమ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ నా మీద అభిమానంతో ఇన్ని వేలమంది ప్రజానీకం నా నామినేషన్ కు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. జన సమూహాన్ని చూసిన తరువాత 50,000 మెజారిటీతో ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. విజన్ ఉన్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలిపారు. ఉదయగిరి దిశ దశ మార్చడంతో పాటు ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఆర్థిక స్వాతంత్రం తీసుకొస్తానన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. సాగు నీరు అందించి బీడు భూములను బంజరు భూములుగా చేస్తానని అదేవిధంగా ఇంటింటికి మంచినీటి కొళాయిని ఏర్పాటు చేసి ఫ్లోరైడ్ సమస్యను పూర్తిగా అధిగమిస్తానని తెలిపారు. ఉదయగిరిని సిరులగిరిగా చేసేందుకు నా వద్ద ప్రణాళిక ఉందని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తానని తెలిపారు. ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ అనే నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా నేను ఎమ్మెల్యేగా గెలిస్తేనే అనుకున్న పనులన్నీ సాధ్యమవుతాయని ఇప్పటివరకు ఎంతోమందిని గెలిపించారని ఒక అవకాశం ఇచ్చి ఆదరించాలని ఆయన కోరారు. ఎర్రటి ఎండనచైతం లెక్కచేయక ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు ఆత్మీయులకు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్ నియోజకవర్గ పరిశీలికలు వేనాటి సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంతకుమారి బిజెపి ఇన్చార్జి కదిరి రంగారావు జనసేన ఇన్చార్జి కొట్టే వెంకటేశ్వర్లు కాకర్ల సునీల్ కాకర్ల వెంకట్ కాకర్ల ప్రవీణ కాకర్ల సురేఖ 8 మండలాల తెలుగుదేశం బిజెపి జనసేన కన్వీనర్లు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ గెలుపు లక్ష్యంగా హారీష్ ప్రచారం

- పాగా వేయాలని కాంగ్రెస్ ఎత్తులు
- ప్రచారంలో దూసుకుపోతున్న రఘునందన్

మెదక్, ఏప్రిల్22(శ్రీచక్ర) :





మెదక్ లోక్‌సభతో పాటు, జహారాబాద్ లోక్‌సభ గెలుపుపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆయన ఈ రెండు సీట్లను గెలిపంచుకునే లక్ష్యంతో పగలనక, రాత్రనక కష్టపడుతున్నారు. ఈ రెండు స్థానాలు ప్రతిష్టాత్మకంగా మారడంతో ప్రచార హోరు పెంచారు. సిద్దిపేట జిల్లా నుంచే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో పోలింగ్ రోజు తమ అభ్యర్థికే ఓట్లు పడే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఇన్ చార్జిలను నియమించడమే కాకుండా మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తు న్నారు. యూత్, స్టూడెంట్, సోషల్ మీడియా విభాగాలకు దిశానిర్దేశంచేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 18.12 లక్షల ఓటర్లుండగా వీరిలో అత్యధికంగా బీసీ వర్గాలే ఉన్నాయి. నియోజకవర్గంలోని ఏడు సెగ్మెంట్లలో బీసీ వర్గాలకు చెందిన ఓటర్లు దాదాపు ఆరు లక్షల పై చిలుకు ఉండడంతో అభ్యర్థులందరూ వారిపై ఫోకస్ పెడుతున్నారు. ఇందులో ముదిరాజ్ వర్గానికి అత్యధిక ఓట్లుండడంతో వారి మద్దతు పొందేందుకు అన్ని పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా ముదిరాజ్ వర్గానికి చెందిన నీలం మధు బరిలో నిలవడంతో ఆ పార్టీ నేతలు దీన్నే ప్రచార అస్త్రంగా మలుచుకుని ప్రజల్లోకి వెళ్తున్నారు. అలాగే కాంగ్రెస్ కూడా మెదక్ ఎంపి స్థానంపై ప్రత్యే దృష్టి పెట్టింది. బీఆర్ఎస్ కంచుకోటగా ఉన్న సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ కూడా దృష్టి పెట్టింది. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లను గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఈ మూడు సెగ్మెంట్లలో అధికంగా ఓట్లను పొందిన బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం విజయానికి బాటలు వేయాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు కాంగ్రెస్ సైతం ఈ ఎన్నికల్లో ఎక్కువగా ఓట్లు సాధించడానికి పావులు కదుపుతోంది. ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖతో పాటు ముఖ్య నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన విషయాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రచారాల్లో ప్రస్తావిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓబీసీ బిడ్డను మూడోసారి దేశానికి ప్రధాని చేయాలని బీజేపీ అభ్యర్థిస్తోంది. సిద్దిపేట నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, మైనంపల్లి హన్మంతరావుకు బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధిస్తే నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం దక్కుతుందని హామీ ఇస్తున్నారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నీ తానై ప్రచార వ్యూహాలతో ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ స్థాయి నేతలను కలుపుకుని రోడ్డు షోలు, మార్నింగ్ వాక్ లు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలతో ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి జోరుగా వలసలు

**పెద్దకడబూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

పెద్దకడుబూరు మండలంలోని కల్లుకుంట, ముచ్చిగిరి, హెచ్ మురవణి గ్రామాలలో వైసీపీ కార్యకర్తలు టీడీపీలోకి వలసలు జోరందుకున్నాయి. దీంతో వైసీపీ మండల నేతలు తలలు పట్టుకొంటున్నారు. సోమవారం హెచ్ మురవణి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు దుమ్ముల శివన్న, తలారి చిన్న యాపిలయ్య, చిన్న నర్సన్న, గొర్రెల నర్సింహుడు, తలారి గోవిందు, చాకలి ఉరుకుందు, చాకలి వీరస్వామి, బోయ లింగన్న, చిన్న హనుమంతు, బీహెచ్ శ్రీనివాసులు, నాగలదిన్నె ఉరుకుంద, బోయ మల్లేష్, బోయ తిమ్మారెడ్డి, మార్కట్ గోవిందు, మజ్జిగ శాంతన్న, బోయ ఎంకన్న, అనుముగళ్ల నర్సప్ప, గోసి నాగరాజు, తలారి గుంటప్ప, మాల నర్సప్ప, మాల నాగరాజు, మాల గుంటప్ప, వీరన్న, మాల ఉరుకుంద, బోయ వీరేష్, కటిక పెద్దరాజు, పూల బకాష్, కురువ హనుమంతు, హనుమపురం వెంకన్న, రంగనోళ్ల సత్య, బి. మల్లేష్, చాకలి చిన్న వీరేష్, ఆంజనేయులు, కోసిగి గోపాల్, బత్తిని ఆదం, బి. గోపాల్, బాపురం గోవిందు, కట్టెల తిక్కయ్య, పంగ వెంకటేష్, ఉప్పరి నరేష్, ఉప్పరి నర్సింహుడు, హమాలి రోగన్న, గడిగ హనుమంతు, ఉప్పరి భీమేష్, ఉప్పరి శ్రీను, పరందొడ్ల లక్ష్మడు, ఈరన్న కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. వైసీపీ అధినేత జగన్ ప్రభుత్వాన్ని నమ్ముకుంటే రాష్ట్ర అభివృద్ధి, వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని నమ్ముకుంటే మంత్రాలయం అభివృద్ధి జరగదన్నారు. 10 సంవత్సరాలుగా మేము వైసీపీ నాయకులను దగ్గరుండి చూస్తున్నామని, ఆ పార్టీని నమ్ముకున్న ఆ ఎమ్మెల్యేని నమ్ముకున్న మా పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని గ్రహించి టీడీపీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో సొంటన్న, చెన్నకేశవ గౌడ్, మధు, దస్తగిరి, జంబులన్న, ఉరుకుందు, బిటి రామ్మూర్తి, రంగయ్య, నర్సయ్య, పాల్గొన్నారు.




# నామినేషన్ దాఖలు చేసిన కాటసాని రాంభూపాల్ రెడ్డి








- **భారీగా హాజరైన పాణ్యం నియోజకవర్గ ప్రజలు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**

**కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర):**

పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ముందుగా ఇంటి దగ్గర సర్వమత ప్రార్థనలు నిర్వహించి అక్కడినుండి నియోజకవర్గ పరిధిలోని భారీ జనసందోహం, నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి కర్నూలు కలెక్టర్ కార్యాలయం చేరుకుని అక్కడ నామినేషన్ ఎమ్మెల్యే దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాటసాని ఉమామహేశ్వరమ్మ, యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డి, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, పాణ్యం నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో..
# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం





- **కర్నూలు, నంద్యాల జిల్లా ఏజీఎం సురేష్**

**కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర):**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నంద్యాల జిల్లాలో వున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రభజనాన్ని సృష్టించాయని ఆ విద్యా సంస్థల ఏ జీ ఎం సురేష్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 600 మార్కులకు 596/1,594/1, 593/2, 592/2, 591/6, 590/1 మంది సాధించినారు. అదే విధంగా 590 పైన మార్కులు 13 మంది సాధించారని, 580 పైన మార్కులు 63 మంది సాధించారని, 570 పైన మార్కులు 114 మంది సాధించారని, 550 పైన మార్కులు 237 మంది సాధించారని ఆయన తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి శ్రీ చైతన్య కర్నూలు, నంద్యాల జిల్లాల ఏ జీ ఎం సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.





# పరీక్షల్లో విజేతలు

- **మండల టాపర్ బి. శ్వేత**

**మంత్రాలయం, ఏప్రిల్ 22,(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం పదవ తరగతి ఫలితాలను విడుదల చేసింది.మంత్రాలయం మండలంలో 780 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో 348 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో మంత్రాలయం మండల టాపర్ గా వైష్ణవి హైస్కూల్(ప్రయివేటు హైస్కూల్, మంత్రాలయం ) విద్యార్థిని బి. శ్వేత 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే పరిమళ హైస్కూల్ (శ్రీ మఠంకు చెందిన ప్రయివేటు హైస్కూల్) కు చెందిన పి. వైష్ణవి 600 మార్కులకు గాను 565 మార్కులు, అలాగే మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలోని మోడల్ స్కూల్ విద్యార్థి కె. బీరప్ప 600 మార్కులకు గాను 563 మార్కులు, మంత్రాలయం ప్రభుత్వ జెడ్పీ పాఠశాల విద్యార్థి సి. మడివేలి 551 మార్కులు, ఎన్. భార్గవి 533 మార్కులు, ఎం.నవ్యశ్రీ 524 మార్కులు, వగరూరు గ్రామం జెడ్పీ పాఠశాల విద్యార్థి బి. ఉదయ్ 523, చిలకలడోణ కేజీబీవీ పాఠశాల విద్యార్థిని సి. ధరణిశ్రీ 516 మార్కులు, తుంగభద్ర జెడ్పీ పాఠశాల విద్యార్థి బండారి చిన్న 455, మాధవరం జెడ్పీ పాఠశాల ఎస్. సందీప్ 435,సూగూరు విద్యార్థిని లావణ్య 432,చిలకలడోణ జెడ్పీ పాఠశాల జీఎ. కుమార్ 429,విద్యానగర్ ఎస్ ఎంకె, వీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి బనవాసి రాజశేఖర్ 420 మార్కులు సాధించి విజయ కేతనం ఎగరవేసినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.







# టెన్త్‌లో మండల టాపర్లుగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు







**పెద్దకడబూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు సోమవారం విడుదలైన టెన్త్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన శ్రేయ 563, ఆశీర్వాదం 561, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బోయ దినాకర్ 560, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీ మహాలక్ష్మి 558 మార్కులతో పెద్దకడుబూరు మండల టాపర్లుగా నిలిచారు. ఏపీ మోడల్ స్కూల్ లో మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణులై 93.50 శాతం ఉత్తీర్ణత సాధించారు. 500 మార్కులకు పైగా 12 మంది విద్యార్థులు సాధించారు. అలాగే కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో లక్ష్మీదేవి 519, కేజీ శ్రావణి 482, ఎం గీతాంజలి 453, కేజీ సుస్మిత, నాగలక్ష్మీ 451 మార్కులతో విద్యాలయం టాపర్లుగా నిలిచారు. కేజీబీవీలో మొత్తం బాలికలు 33 బాలికలు పరీక్షలు రాయగా 24 మంది బాలికలు ఉత్తీర్ణులై 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోయ దివాకర్ 560, ఈడిగ వీరాంజనేయులు 528, రాఘవేంద్ర 506 మార్కులతో పాఠశాల టాపర్లుగా నిలిచారు. ఇక్కడ మొత్తం 87 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 35 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే కల్లుకుంటలోని జెడ్పీహెచ్ఎస్‌లో 17 శాతం, కంబళదిన్నెలోని జెడ్పీహెచ్ఎస్ 50 శాతం, హెచ్ మురవణి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ లో 33 శాతం, గవిగట్టులోని జెడ్పీహెచ్ఎస్‌లో 25 శాతం, చిన్నతుంళంలోని జెడ్పీహెచ్ఎస్ లో 42 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పెద్దకడుబూరు మండలంలో మొత్తం 390 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయగా 141 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 65 శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగన్న, కేజీబీవీ ఎస్ఓ రుక్సానా పర్వీన్, జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాజేశ్వరమ్మ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కంబళదిన్నెలో ఇద్దరు వాలెంటర్లు రాజీనామా


**పెద్దకడబూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**



పెద్దకడుబూరు మండలంలోని కంబళదిన్నె గ్రామానికి చెందిన బోయ రామయ్య, బోయ వీరేష్ అనే ఇద్దరు వాలెంటర్లు సోమవారం గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ మహేంద్రకు సోమవారం తమ రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాలను నిస్వార్థంగా పేదలకు అందజేస్తున్న తమ సేవలను మొదటి నుండి ప్రతిపక్ష పార్టీలు, నేతలు అనుమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మనస్తాపానికి గురై రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

# సునయన ఆడిటోరియంలో మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

- **జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, ఏప్రిల్, 22(శ్రీచక్ర):**

కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో జరుగుతున్న మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్ ను పరిశీలిస్తూ వేదిక మీద ఉండి మాట్లాడితే క్రింద ఉన్న వారికి ఎటువంటి రీసౌండ్ లేకుండా స్పష్టంగా వినిపిస్తుందా లేదా అని సౌండ్ సిస్టమ్ ను పరిశీలించారు. వేదిక మీద కూడా బౌండరీ మైక్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు గాను హ్యాంగర్స్ ఉన్నాయని అవి దృఢంగా ఉన్నాయో లేదో పరిశీలించి అవసరమైతే కొత్తవి వేయడంతో పాటు కర్టన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎయిర్ కండిషనింగ్ కూడా వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్, డిఈ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైఎస్సార్‌టీయూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణ

- టి.జి భరత్ కార్యాలయంలో పార్టీలో చేరిన పలు యూనియన్ల నాయకులు
- తమ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్న టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర):**

తమ ప్రభుత్వం వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. సోమవారం నగరంలోని టి.జి భరత్ కార్యాలయంలో వైఎస్సార్‌టీయూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణతో పాటు మున్సిపాలిటీ రెగ్యులర్ యూనియన్, మున్సిపాలిటీ ఆప్కాస్ యూనియన్, ఇంజినీరింగ్ సెక్షన్ రెగ్యులర్, ఆప్కాస్ యూనియన్, జనరల్ హాస్పిటల్ ఆప్కాస్ వర్కర్లు, రైల్వే ఆప్కాస్ వర్కర్ల నాయకులు, సిబ్బంది తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయన్నారు. తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుందని తెలుసుకొని పార్టీలో చేరిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే కార్మికుల సమస్యలు ఒక్కొక్కటికీ పరిష్కరించే దిశగా ముందుకు వెళతామని పేర్కొన్నారు. రోజురోజుకూ తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతోందన్నారు. ప్రజలందరూ ఈ ఐదేళ్ల పాలన చూసి విసిగిపోయారన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎం.వి నారాయణ, స్వాములు, పి. వెంకటరమణ, ఎస్. ప్రభాకర్ రెడ్డి, రత్నం, సి. రాజు, నాగరాజు, చంద్ర, సి. రమేష్, లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు. వైఎస్సార్‌టీయూసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వై.వి రమణ మాట్లాడుతూలి కర్నూలు ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వస్తున్న టి.జి భరత్‌కు మద్దతు తెలుపుతున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. కర్నూల్లో టి.జి భరత్ బాటలో పయనిస్తామని పేర్కొన్నారు. నిస్వార్థంగా సేవ చేసే టి.జి భరత్‌ను తామంతా కష్టపడి గెలిపించుకుంటామన్నారు.

## వెసిపిని వీడి యువకులు టీడీపీలో చేరిక



**కల్లూరు ఏప్రిల్ 22 (శ్రీ చక్ర)**

కల్లూరు అర్బన్ 27వ వార్డ్ వెంకటాద్రి నగర్‌కి చెందిన వైసిపి పార్టీ నుండి యువకులు పవన్,విక్రమ్,కళ్యాణ్,సిద్దు తో పాటు 20 కుటుంబాలు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. గౌరు వెంకటరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి, ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ లో చేరిన యువకులు చరణ్, దినేష్,శేషు, మహీధర,సుదర్శన్,వర్ధన్, ఇస్మాయిల్,అభి కుమార్,తిరుమళ్ చేరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి , పాణ్య%శీ% వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి ,తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, కల్లూరు మండలం నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి, దొడ్డిపాడు మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి ఇంట్లో విషాదఛాయలు

**మంత్రాలయం, ఏప్రిల్ 22,(శ్రీచక్ర) :**



మరో రెండు రోజుల్లో కూతురికి పెళ్లి చేసి అత్తారింటికి పంపే తరుణంలో కన్న తండ్రి మృతి చెందడంతో ఆ ఇంట్లో విషాదఛాయలు అలముకున్న సంఘటన మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లుదేవకుంట గ్రామానికి చెందిన వీరేష్ (45) ఇంట్లో మరో రెండు రోజుల్లో కూతురికి వివాహం సందర్భంగా బందువులు తో కళకళలాడుతుంది. .. అయితే కన్న తండ్రికి గుండె పోటు రావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరు తరలించాలని వైద్యులు సూచించడంతో, ఎమ్మిగనూరుకు తరలిస్తుండగా మార్గమార్గంలోనే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ పెళ్లి ఇంట్లో విషాదఛాయలు అలముకున్నాయి మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

# పేదల సంక్షేమ వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ దీవించండి





- **వైసీపీ మహిళామణులు ఇంటింటి ప్రచారం**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

పేదల సంక్షేమ వైసీపీ ప్రభుత్వాన్ని మే 13న జరిగే ఎన్నికల్లో మళ్లీ దీవించాలని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున ఆయన సతీమణి జయమ్మ, టీటీడీ పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి సతీమణి గిరిజమ్మ , వైసీపీ యువనేతలు ప్రదీప్ రెడ్డి సతీమణి అనుషమ్మ , ధరణి రెడ్డి సతీమణి కుమారి , ఎమ్మెల్యే తనయ ప్రియాంకమ్మ , సీతారామిరెడ్డి తనయ వీణమ్మ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దకడుబూరు మండలంలోని నాగలాపురం, ఓం నగర్, మంత్రాలయం మండలం సింగరాయణహళ్లి గ్రామాలలో బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా నాల్గోసారి అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళా నేతలతోపాటు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ కేపీ యల్లప్ప, గ్రామ సర్పంచ్ చంద్రలేఖ, హనుమంతరెడ్డి, ఉప సర్పంచ్ నాగేష్, విశ్వనాథ్, సింగరాయణహళ్లి సర్పంచ్ మధుసూధన్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ వైసీపీ గుర్తు ఫ్యాన్ కు ఓటు వేయాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ సీఎం కావాలన్నారు. అవ్వాతాతలకు ప్రతి నెల ఒకటో తారీఖునే ఇంటి వద్ద పింఛన్ అందాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వాదించాలని కోరారు. ఎవరికీ ఏ కష్టమొచ్చినా నేనున్నానంటూ అభయం ఇచ్చే బాలనాగిరెడ్డిని నాల్గోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని సూచించారు. టీడీపీ మాయ మాటలు నమ్మి మరోసారి మోస పోవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు దాఖలు





**మంత్రాలయం, 22,(శ్రీచక్ర) :**

నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో నామినేషన్ల పక్రియ లో భాగంగా నాల్గవ రోజు ప్రధాన పార్టీలైన వైసీపీ ,టీడీపీ మంత్రాలయం అసెంబ్లీ అభ్యర్థులు సోమవారం వేరువేరు సమయాల్లో నామినేషన్లు వేశారు. ముందుగా మంత్రాలయం వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం టీడీపీ కూటమి అభ్యర్థి మాధవరం రాఘవేంద్రరెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి కి అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ భీంరెడ్డి , సర్పంచ్ భీమయ్య , వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి హాజరు కాగా,ఉమ్మడి టీడీపీ అభ్యర్థి వెంట టీడీపీ టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు బి. వీరేష్, అడ్వకేట్ ఆనంద్, టీడీపీ యువ నాయకులు రాకేష్ రెడ్డి ఉన్నారు.

**ఎన్నికల కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు:-**

నియోజకవర్గం కేంద్రమైన మంత్రాలయంలో ఇరు పార్టీ నాయకుల నామినేషన్ల సందర్భంగా మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ సీతారామయ్య నేతృత్వంలో, మంత్రాలయం సిఐ ఎరిషావలి , ఎస్ఐ గోపినాథ్ , పెద్దకడుబూర్ ఎస్ ఐ సతీష్ కుమార్ , మాధవరం ఎస్ ఐ కృష్ణమూర్తి , స్పెషల్ పార్టీ అధ్వర్యంలో ఎన్నికల కేంద్రం దగ్గర గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# టిడిపి ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం



- **భవన నిర్మాణ రంగం కార్మికుల సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్**

**కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర):**

తమ తెలుగుదేశం ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం అమలుచేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. సోమవారం మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని రంగాలు వైసీపీ పాలనలో కుదేలైపోయాయన్నారు. భవన నిర్మాణ సామాగ్రి, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఇసుక ఉచితంగా అందిస్తామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. ఇక తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. కులం, మతం చూడకుండా ప్రజలందరూ ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, టిడిపి నాయకులు బొల్లెద్దుల రామకృష్ణ, దేవా, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలుకు ఇండస్ట్రియల్ కారిడార్ అవసరం





- **కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థి ఎం. శ్రీహర్ష**

**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

పరిశ్రమలు లేక కర్నూలు ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేక వెనుకబడిందని అందుకుగాను ఇండస్ట్రియల్ కారిడార్ అవసరం అని కర్నూలు ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థి ఎం. శ్రీహర్ష పేర్కొన్నారు. సోమవారం నగరంలోని రోజా స్ట్రీట్, కార్ల్ మార్క్స్ నగర్, ఎస్బిఐ కాలని ప్రాంతంలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. కర్నూలుకు పరిశ్రమల వస్తే యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీ ఐదేళ్ల భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి




- వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టి.జి భరత్

**కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర):**

ఐదేళ్ల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. సోమవారం మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో వివిధ వార్డులకు చెందిన నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో అన్ని ధరలు పెరిగిపోయి ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి వచ్చేసిందన్నారు. కరెంట్ చార్జీలు, మున్సిపాలిటీ పన్నులు, నిత్యవసర సరుకుల ధరల భారం ప్రజలు భరించలేకపోతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజలపై భారాలు పడకుండా నియంత్రిస్తామని చెప్పారు. ఇక కర్నూల్ ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు.. కులం, మతం పేరు చెప్పి ఓట్లు అడిగేవారిని నమ్మొద్దని ప్రజలకు వివరించాలని ఆయన నాయకులకు సూచించారు. గత ఎన్నికల్లో చేసిన పొరపాట్లు మళ్లీ చేయొద్దన్నారు. బీజేపీతో పొత్తులో ఉన్నందుకు టిడిపికి ఓటు వేయొద్దని ముస్లింల ఓట్లు పొందేందుకు వైసీపీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు. అయితే బీజేపీతో టిడిపి కలిసి ఉన్నప్పుడు ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని.. వైసీపీ ప్రభుత్వంలోనే ముస్లింల పథకాలు తీసివేశారని తెలిపారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. నగరం రూపురేఖలు మారుస్తానని చెప్పారు. ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు వేయాలని ఆయన కోరారు. వైసీపీని వీడి టిడిపిలో చేరిన వారిలో 23వ వార్డు నుండి మద్దిలేటి, నరసింహులు, గోపాల్, పెద్ద గోపాల్, లక్ష్మన్న, సాయి కుమార్, భరత్, 47వ వార్డు ధర్మపేటకు చెందిన తిమ్మప్ప, సల్మాన్, లక్ష్మన్న, 6వ వార్డు గడ్డాకు చెందిన గౌస్ పీర్, మోయిన్, విజయ్, అబ్దుల్లా, 12వ వార్డు బాపూజీ నగర్‌కు చెందిన అభినయ్ కుమార్, మెహబూబ్, ఉపేంద్ర, జలీల్, ఖాసీం, తదితరులు ఉన్నారు.

# ఫ్యాన్ కి ఓటేస్తే దానికే ఉరి వేసుకోవాల్సిన దుస్థితి వస్తుంది




- అర్హులకు ఇల్లు, ఇళ్ల పట్టాలు అందజేస్తా
- 25వ వార్డులో టిజి భరత్ భరోసా యాత్ర

**కర్నూలు, ఏప్రిల్ 22(శ్రీచక్ర):**

కర్నూలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదేళ్లపాటు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. సోమవారం నగరంలోని 25వ వార్డులో ఆయన టిజి భరత్ భరోసా యాత్ర చేపట్టారు. దేవ నగర్, గాయత్రి ఎస్టేట్, బిర్లాగడ్డలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను తాను గెలవగానే ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని భరత్ మహిళలకు హామీ ఇచ్చారు. యువతతో మాట్లాడుతూ తనను గెలిపించాక తనకున్న నెట్వర్క్ తో కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని చెప్పారు. ఇప్పుడున్న పాలకులు డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నా, చెత్తాచెదారం రోడ్లపై ఉన్నా పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. తద్వారా ఎంతోమంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. తమ తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పేదల కోసం టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడితే.. ఈ వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేయకుండా అలాగే వదిలేసిందన్నారు. తద్వారా లబ్ధిదారులకు ఇల్లు అందకుండా పోయాయని ఆయన మండిపడ్డారు. తాము వచ్చిన వెంటనే మళ్ళీ ఇళ్లను నిర్మించి పేదలకు అందజేసే బాధ్యత తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి అర్షద్, వార్డు ఇంచార్జి రాజశేఖర్ యాదవ్, నాగయ్య, మధు, మహేష్, బాలు, కల్లు శ్రీను, సుధాకర్ రెడ్డి, సత్యరాజ్, రమణయ్య శెట్టి, మధు, మహబూబ్ బాషా, మద్దిలేటి, కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామకృష్ణ, జనసేన పవన్, తదితరులు పాల్గొన్నారు. టిజి భరత్ భరోసా యాత్ర ముగిసిన అనంతరం బిర్లా గడ్డలో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. రానున్న ఎన్నికల్లో టి.జి భరత్ ను భారీ మెజారిటీతో గెలుపిస్తామని పార్టీలో చేరిన వాళ్ళు చెప్పారు.

## ఉగ్ర నామినేషన్ కార్యక్రమానికి టిడిపి,జనసేన, బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరవ్వాలి

- మెడ బలిమి వెంకటరావు



**పామూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

ఈనెల 24వ తేదీ నామినేషన్ వేయనున్న టిడిపి జనసేన బిజెపి కూటమి ఉమ్మడి కనిగిరి నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని పామూరు మండలం నుంచి ప్రజలు భారీగా హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసిన టిడిపి యువ నాయకులు మెడ బలిమి వెంకట్రావు. ఈ సందర్భంగా తన నివాసంలో విలేకరులతో మాట్లాడిన ఆయన రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి గెలుపుకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.

## భారత చైతన్య పార్టీ అభ్యర్ధి శ్రీనివాస్ యాదవ్ నేడు నామినేషన్ దాఖలు!

**రామచంద్రపురం, ఏప్రిల్22(శ్రీచక్ర) :**



భారత చైతన్య యువన పార్టీ తరపున రామచంద్రపురం అసెంబ్లీ అభ్యర్థిగా బర్ల నివాస్ యాదవ్ నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు .ఈమేరకు మంగళవారం బీసీవై అభ్యర్థిగా బర్ల శ్రీనివాస్ ఇప్పటికే గత రెడు నెలలపాటు నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల ఆయాగ్రామాల్లో స్వయంగా పర్యటన చేసి ఓటర్లను కలుసుకున్నారు. కాగా దీంతో శ్రీనివాస్ యాదవ్ తమ పార్టీ గుర్తు అయిన చెరుకు రైతు గుర్తుపైఓటు వేసి తనకు మద్దతు పలకాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గపరిధిలో ఇప్పటికే ప్రతీ రోజూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ఓటర్లను చైతన్య పరిచే విధంగా ఆటోలు ద్వారా ప్రచారం జరుగుతోంది. దీంతో శ్రీ నివాస్ యాదవ్ మాట్లాడుతూ తమ పార్టీ తరపున మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నానని , నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియలో భాగంగా ద్రాక్షారామంలో దక్షిణామూర్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడ నుంచి పార్కు దగ్గర ఉన్న దుర్గాదేవిని దర్శించుకుని అనంతరం జీవి అండ్ కేబియం స్కూలు వద్ద ఉన్న బీసీవై పార్టీ అభ్యర్థి శ్రీనివాస యాదవ్ స్వగృహం నుంచి పాదయాత్రగా స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి బయలుదేరనున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా బి సి వై కార్యకర్తలు, తన అభిమానులు, నియోజకవర్గ ప్రజలు నామినేషన్ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా శ్రీ సుబుధేంద్ర తీర్థుల.. 53వ పుట్టిన రోజు వేడుకలు

- శ్రీ మఠంలో హోమాలు




**మంత్రాలయం, ఏప్రిల్ 22,(శ్రీచక్ర) :**

శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థల 53 వ పుట్టిన రోజు వేడుకలను శ్రీ గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు, శ్రీ మఠం సిబ్బంది సోమవారం వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి జన్మదినం సందర్భంగా, శ్రీ మఠం యాగ శాలలో మృత్యుంజయ, ఆయుష్య, పవమాన తదితర హోమాలకు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం సిబ్బంది, భక్తులు, మంత్రాలయం పుర వాసులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు సంస్థాన పూజల్లో భాగంగా శ్రీమూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందానికి విశేష పూజలు నిర్వహించారు.

## దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమంను విజయవంతం చేయండి

- యాట రాఘవేంద్ర (పామూరు మండల వైసీపీ ఉపాధ్యక్షులు)

**కనిగిరి /పామూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**



ఈనెల 25వ తేదీ గురువారం కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్ కార్యక్రమమును పామూరు మండలం నుంచి భారీగా వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పామూరు మండల వైసీపీ ఉపాధ్యక్షులు యాట రాఘవేంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు అయిన దద్దాల నారాయణ యాదవ్ గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనిగిరి సీటును కానుకగా ఇవ్వాలని వారన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించిన సిఎస్ పురం కేజీబీవీ విద్యార్థినులు

**పామూరు (సిఎస్ పురం), ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**



సి.ఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 31 మంది ఉత్తీర్ణత సాధించారు. 524 మార్కులతో జి శృతి కేజీబీవీ లో ప్రథమ స్థానం సాధించారు. 523 మార్కులతో కే భవాని ద్వితీయ స్థానం, ఎం లావణ్య 519 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 500 కు పైగా మార్కులు సాధించిన వారు ఎనిమిది మంది. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్ఓ షేక్ రేష్మ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులను, ఉన్నతమైన ఫలితాలు రావడానికి నిరంతరం కృషిచేసిన ఉపాధ్యాయునులను ఆమె అభినందించారు.

# అట్టహాసంగా కూటమి అభ్యర్థి సుభాష్ నామినేషన్ ర్యాలీ

## సంక్షేమ పథకాలుసక్రమంగా అమలు జరగాలంటే మరోసారి వైసీపీని గెలిపించాలి!

● రామచంద్రపురం వైసీపీ అభ్యర్థి సూర్యప్రకాష్





**రామచంద్రపురం, ఏప్రిల్22 (శ్రీచక్ర) :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా అమలు చేసిన సంక్షేమపథకాలు సక్రమంగా అమలు జరగాలంటే రానున్న ఎన్నికల్లో మరోసారి ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వన్ని బలపరచాలని రామచంద్రపురం అసెంబ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ఓటర్లను కోరారు. ఈమేరకు సోమవారం రామచంద్రపురం మండలం జువ్విపాడు, ఓదూరు, నరసాపురపు పేట గ్రామలలో ఎన్నికల ప్రచార ర్యాలీ కార్యక్రమంలో భాగంగా సూర్యప్రకాష్ పర్యటించారు.ఈసందర్భంగా సూర్యప్రకాష్ కు స్థానిక గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు మహిళలు హారతులు ఇచ్చి స్వగతం పలికారు.దీంతో సూర్య ప్రకాష్ గడపగడపకు ఆప్యాయంగా అభివాదం చేస్తూ స్థానిక ప్రజల ను పలకరిస్తూ.రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు , గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్యావటంలో రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్ కోడలు దివ్యశ్రీ ఇంటింటికి ప్రచారం!

● హారతులిచ్చి బ్రహ్మరథం పట్టిన మహిళలు



**కాజులూరు, ఏప్రిల్22(శ్రీచక్ర) :**

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కోడలు దివ్యశ్రీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూర్య ప్రకాష్ కు మద్దతుగా ఆర్యావటం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. ఈమేరకు సోమవారం కాజులూరు మండలం ఆర్యావటం గ్రామంలో ఆమే ప్రతీ ఒక్కరిని పలకరించుకుంటూ తన బర్త సూర్యప్రకాష్ కు మీఅమూల్య మైన ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈసందర్భంగా దివ్యశ్రీ కి స్థానిక గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు మహిళలు హారతులు ఇచ్చి స్వగతం పలికారు.దీంతో సూర్య పప్రకాష్ కు ఓటు వేయాలని గడపగడపకు ఆప్యాయంగా అభివాదం చేస్తూ స్థానిక ప్రజల ను పలకరిస్తూ.రాబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమే కోరారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




















- **జనసద్రంలా మారిన ద్రాక్షారామం -రామచంద్రపురం ప్రధాన రహదారి**
- **నాలుగు గంటల పాటు కొనసాగిన బారీర్యాలీ గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్**
- **నామినేషన్కు వేలాదిగా తరలి వచ్చిన టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీల శ్రేణులు**
- **వేలాది మంది కూటమి శ్రేణులతో బైకుర్యాలీతో నామినేషన్ వేసిన సుభాష్**
- **జైత్రయాత్రలా తలపించి బారీ బైక్ ర్యాలీ**
- **ఇప్పటి వరకూ తొమ్మిది మంది అభ్యర్థులు పదమూడు సెట్లు నామినేషన్లు దాఖలు**

**రామచంద్రపురం, ఏప్రిల్22 (శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజకవర్గం అసెంబ్లీకి కూటమి ఉమ్మడి అభ్యర్థిగా వాశంశెట్టి సత్యం తనయుడు సుభాష్ జనసేన, టీడీపీ, బిజెపి ఉమ్మడి పార్టీల శ్రేణులతో జనసంద్రంగా మారిన ప్రధాన రహదారిపై బైకు ర్యాలీతో బయలుదేరి అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు సోమవారం రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ నేత పప్పుల మసేను వెంకన్న ,(రేవుశ్రీను)రాజాకాకర్లపూడి గోపాలబాబు, బిజేపి ఇంచార్జి దూడల శంకరనారాయణ లతో కలిసి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి, రామచంద్రపురం ఆర్డీవో ఎస్.సుధాసాగర్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు.అభ్యర్థి సుభాష్ రామచంద్రపురం తన నివాస గృహం నుండి ఆయాపార్టీల శ్రేణులు ,అభిమానులు, కార్యకర్తలుతో ద్రాక్షారామం తరలి వచ్చారు. ముందుంగా ద్రాక్షారామ భీమేశ్వరస్వామి వారి ఆలయంలోశాస్త్రోత్తకంగావేదపండితులచే సతీ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడికి నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఉమ్మడి పార్టీల కార్యకర్తలతో బారీ బైక్ ర్యాలీతో ఊరేగింపుగా రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుని అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్ వేయడానికి ఉదయం పది గంటలకు బయలుదేరిన సుభాష్ బైకు ర్యాలీకి ఉహించని విదంగా అబిమానులు, ఆయాపార్టీల శ్రేణులు తరలో రావడంతో ద్రాక్షారామం -రామచంద్రపురం రహదారిపై గంటలకొద్దీ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడంతో అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి సుమారుగా నాలుగు గంటల సమయం పట్టింది. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇప్పటి వరకూ 9 మంది అభ్యర్థులు 13సెట్లు నామినేషన్లు దాఖలు..**

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా 42- రామచంద్రపురం అసెంబ్లీ నియోజక వర్గం నందు అసెంబ్లీ కి ఎన్నికల నిమిత్తం ఈనెల 18వ తేదినుండి 22 వ తేదివరకూ నిర్దేశిత సమయములో తొమ్మిది మంది అభ్యర్థులు పదమూడు సెట్లు నామినేషన్ దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అదికారి ,రామచంద్రపురం ఆర్డీవో ఎస్ సుధాసాగర్ తెలిపారు .సోమవారం నలుగురు అభ్యర్థులు నాలుగు సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో కూటమి ఉమ్మడి అభ్యర్థి తెలుగు దేశం తరపున వాశంశెట్టి సుభాష్, సుభాష్ బార్య లక్ష్మీ సునీత అదేపార్టీ తరపున మరో నామినేషన్ దాఖలు చేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా యర్రంశెట్టి సత్యనారాయణ రామరాజు, ఒకసెట్ ,అలాగే మరో స్వతంత్ర అభ్యర్థిగా గుత్తుల జై శ్రీ సుర్యేంద్ర నాద్ బాబుజీ ఒక సెట్టు దాఖలు చేశారు.

## పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి: డా. చప్పిడి

**రామచంద్రపురం, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**




పిన్న వయస్సు నుంచి చిన్నారుల్లో క్రీడా స్పూర్తిని పెంపోందిచాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నెల్లూరు జిల్లా కావలి డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల నందు 7వ అంతర్ జిల్లా మోడరన్ పెంటాథలాన్ క్రీడలు నెల్లూరు జిల్లా సెక్రెటరీ మురళి, డి బి ఎస్ కళాశాల కారాస్పాండంట్ సుధీర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర అధ్యక్షులు డా. చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా నెల్లూరు జిల్లా ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి శ్రీనివాస్ , గౌరవ అతిథిగా నెల్లూరు జిల్లా ఏఎస్పీ సిహెచ్ సౌజన్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా డా. చప్పిడి, ఎస్పీ శ్రీనివాస్ జెండా ఊపి క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి కృష్ణ క్రీడలు నిర్వహించి విజేతలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మానసిక వికాసానికి క్రీడలు చాలా అవసరమని ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేశారు అలాగే గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన వారు ఇక్కడితో ఆగిపోకుండా ఓటమికి గల కారణాలను అన్వేషించి వాటిని అధిగమించినప్పుడే విజేతలుగా రాణిస్తారని తెలిపారు. ఈ క్రీడల్లో గుంటూరు జిల్లాకు మొదటి స్థానం, కాకినాడ జిల్లాకు ద్వితీయ స్థానం కృష్ణా జిల్లాకు తృతీయ స్థానం సాధించాయి. అనంతరం ఈ క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి మెడల్స్, ట్రోఫీలు అందజేయడం జరిగింది. ఈ క్రీడలకు కాకినాడ జిల్లా నుండి ఫణీంద్రకుమారి, సూర్య కోచ్ లు గా వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో మాస్టర్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ గోపిక్రిష్ణ, మాస్టర్ అథ్లెటిక్స్ మహిళా కార్యదర్శి కోటేశ్వరమ్మ గుంటూరు జిల్లా సెక్రటరీ సాంబశివరావు, వెస్ట్ గోదావరి కోచ్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వం ముస్లింలకు పెద్దపీట వేస్తుంది

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర):**

టిడిపి ప్రభుత్వం ముస్లింలకు పెద్దపీట వేస్తుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక భారత్ కళ్యాణమండపంలో జరిగిన ముస్లింల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముస్లిం లకు ఆగిన పథకాలు కొనసాగాలంటే టిడిపి అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తేనే ముస్లింలకు భద్రత, అభివృద్ధి సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా ముస్లింలకు పెద్దపీట వేసిందని వైసిపి అధికారంలోకి వచ్చాక రంజాన్ తోఫా దుల్హన్ పథకాలను రద్దుచేయడమే కాకుండా ముఖ్యమంత్రి సొంతజిల్లోలో ఉండే మైనార్టీ మంత్రి ఉన్న కూడా హజ్ హౌస్ నిర్వీన్యం అయ్యిందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అన్ని మరల పున: ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ ప్రజలు వారి ఓటు హక్కును చాకచక్యంగా వేయాలని సూచించారు. గత 2014లో బిజేపితో పొత్తు వున్నా టిడిపి ముస్లిం మైనారిటీల హక్కులకు భంగం కలిగేలా ఎన్నడూ ప్రవర్తించలేదని గుర్తు చేశారు. 4 శాతం రిజర్వేషన్ల విషయంలో అపోహలు వీడాలని, వాటి పరిరక్షణ విషయంలో టిడిపి రాజీ పడదని స్పష్టం చేశారు. మైనారిటీల సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిన జగన్ ను ప్రజలు తిరస్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, బేపారి బషీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, జిల్లా వక్ఫ్బర్డ్ మాజీ అధ్యక్షుడు బేపారి జాకిర్ అహ్మద్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మున్నా, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, మునీర్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు యస్ యం బాషా, బేపారి గౌస్, బేపారి దాదాపీర్, మడురూ మాబూసాహెబ్, బేపారి ఆరిఫ్, జనసేన జిలాన్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## 32వ వార్డులో చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో టిడిపి ఎన్నికల ప్రచారం



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్ రెడ్డి భార్య జ్యోతి, వరదరాజుల రెడ్డి కూతురు రాధమ్మ వారి కుటుంబ సభ్యులు, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో 32 వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమీర్ దోడియం వెంకట సుబ్బారెడ్డి చీమల రాజశేఖర్ రెడ్డి మహిళా నాయకురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పాశిం సునీల్ కుమార్ నామినేషన్

- వేలాదిగా తరలివచ్చిన తెలుగుదేశం, జనసేన,బీజేపీ, పార్టీల కార్యకర్తలు అభిమానులు
- పసుపు మయమైన పట్టణ పురవీధులు
- తెలుగు తమ్ముళ్ల కోలాహలం డప్పులు, డీజే, కేరళ వాయిద్యాలతో భారీ ర్యాలీ.
- ర్యాలీలో పాశం వెంట గంగాప్రసాద్, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరి హరిశ్చంద్ర రెడ్డి
- గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతాం, ఫ్లై ఓవర్ ను పూర్తి చేస్తాం,
- డ్రింకింగ్ వాటర్ కోసం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ని నిర్మిస్తాం పాశం సునీల్ కుమార్





**గూడూరు రూరల్, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

గూడూరులో ఎన్డీయే బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు.పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వినాయక స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పాశం తదనంతరం అక్కడ నుండి భారీ ర్యాలీ చేపట్టి.., దుళ్ళకాలువ,సంగం సినిమా హాల్, హాస్పిటల్ రోడ్డు, టవర్ క్లాక్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం కు చేరుకున్నారు. ర్యాలీలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు, బీజేపీ నాయకులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు.పాశం సునీల్ కుమార్ ప్రచారరథం మీద నుంచి ప్రజలకు అభివాదం చేసుకుంటు, ఆప్యాయంగా అందరిని పలకరించుకుంటు ముందుకు సాగారు. ర్యాలీలో ఆయన వెంట ప్రచారరథం మీద తెలుగుదేశం గూడూరు నియోజకవర్గ ఎన్నిక ఇంచార్జ్ కరిముల్లా, గంగాప్రసాద్, నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరి హరిశ్చంద్ర రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయంకు చేరుకొన్న పాశం సునీల్ కుమార్ రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలుపుతామని అన్నారు. పట్టణంలో త్రాగునీటి సమస్యను పరిషరిస్తామని, దానికోసం సమ్మర్ స్టోరేజ్ ప్లాంట్ ని నిర్మిస్తామని, ఫ్లై ఓవర్ పూర్తి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే, అభివృద్ధి సంక్షేమం రెండు సమన్వయంగా ప్రజలకు అందించాలంటే.., తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని.., నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని.., దానికోసం ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు ద్వారా మద్దతు తెలపాలని ఆయన కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ కలయికతో ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఐదు మండలల తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కోటలో ముమ్మరంగా వాలంటీర్లు రాజీనామా



**కోట, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కోట, కొత్తపట్నం,వంజివాక, తిన్నెలపూడి గ్రామాల నుండి పలువురు వాలంటీర్లు రాజీనామా చేయడం తెలిసిందే.అయితే సోమవారం 17 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేయడం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 17 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్య కు రాజీనామా వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్బంగా ఎంపీడీవో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం వరకు పలు గ్రామాల నుండి 65 మంది వాలంటీర్లు రాజీనామా చేయగా సోమవారం 17 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేయడం జరిగింది.మండల పరిధిలోని ఇప్పటివరకు అన్ని పంచాయతీల నుండి మొత్తం 82 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని తెలియజేశారు.

## గూడూరు నియోజకవర్గంలో వైసీపీదే గెలుపు



**కోట, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో వైసీపీ తరపున ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న మేరిగ.మురళి అన్నే గెలవబోయేదని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అని అన్నారు.ఈ సందర్బంగా సోమవారం కోట మండలంలోని శ్యామసుందర పురంలో నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,మేరిగ.రేవంత్ చక్రవర్తి లు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు ఘనంగా పూలమాలలు, శాలువాలు,బాణా సంచా, తాళా మేళాలతో ఆహ్వానం పలికి స్వాగతించారు.ఈ నేపథ్యంలో శ్యామసుందర పురం గ్రామస్థులకు అన్నీ విధాలుగా అభివృద్ధి మార్గంలో పనులు చేస్తామని వినోద్ కుమార్ రెడ్డి,రేవంత్ చక్రవర్తి లు హామీ ఇవ్వడం జరిగింది.పలువురు గ్రామస్థులు వినోద్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి సంబంధిత అధికారులుతో ఫోన్లో చర్చించి త్వరలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## స్వామి ఆశిస్సులతో ఎంపిగా విజయం సాధిస్తా

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్22(శ్రీచక్ర) :**

తనకు యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, స్వామి వారి దయతో పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తానని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. సోమవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి క్యామ మల్లేష్ తమ కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం క్యామ మల్లేష్ మాట్లాడుతూ నియోజవర్గ ప్రజల అండ, స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు.

## 38వ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర):**

సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని 38వవార్డు దొరసానిపల్లె రోడ్డు, గోపిరైస్ మిల్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి పాలనలో దాదాపు 50 శాతం వరకు అమరావతిలో రాజధాని పనులు జరిగితే దానిని వైసీపీ ప్రభుత్వం 3 రాజధానుల పేరుతో అటకెక్కించిందని విమర్శించారు. కావున రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు ఇట్టే సునీల్ కుమార్ చౌడం రవీంద్రబాబు మోతుకూరి వెంకటసుబ్బయ్య గంజికుంట ఆంజనేయులు పల్లా శేషయ్య గంజికుంట నాగరాజు చౌడం నాగరాజు చౌడం లక్షుమయ్య గుద్దేటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ స్కూల్లో మెరిసిన ఆణిముత్యం

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**



సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో గవర్నమెంట్ స్కూల్ నుంచి ఆణిముత్యం మెరిసింది. మండలం లోని దొరసాని పల్లె జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుండి పాతకోట గురు మేఘన 571 మార్కులతో ప్రతిభ ప్రదర్శించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి తెలిపారు. ఈ ఫలితాలతో విద్యార్థిని తో పాటు తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పది ఫలితాలలో శ్రీ చైతన్య విజయ దుందుభి

**కోట, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**




కోట మండలంలోని శ్రీ చైతన్య స్కూల్ నుంచి 600కి ద్వారకేష్ 593, షేక్ లుబ్నభాను - 592, విష్ణువర్ధన్ -589 మార్కుల సాధించారు.వీరిని ఏ.జి.యమ్.నర్రా. శ్రీకాంత్అభినందించారు. ఈ సందర్బంగా సోమవారం ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ మాట్లాడుతూ 100% ఉత్తీర్ణతతోపాటు మొత్తం 48 విద్యార్థులకు గాను 40 మంది విద్యార్థులు 500కి పైగా సాధించడంతోపాటు అద్భుతమైనటువంటి స్టూడెంట్ యావరేజ్ 530 మార్కులు సాధించడం జరిగిందని తెలియజేశారు.అనంతరం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ వినయ్ కుమార్,డీన్ శివయ్య విద్యార్థి ని అభినందించారు.

# ఆత్మకూరులో ఆనం రామనారాయణ రెడ్డి నామినేషన్





- గ్రామాల నుండి తరలివచ్చిన ఆనం అభిమానులు
- నామినేట్ 25 వేలమంది పైన అభిమానులే

**ఆత్మకూరు, ఏప్రిల్ 22(శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తన నామినేషన్ వేయటం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రతి మండలం నుండి కార్యకర్తలు వేలాది ముందుగా పాల్గొనడం జరిగింది. అంతకుముందు ఆనం రామనారాయణ రెడ్డి నామినేషన్ కు వచ్చే సమయంలో నెల్లూరులోని ఏసి సెంటర్లోని వినాయక ఆలయం. రాఘవేంద్ర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అక్కడ వేద పండితుల చేత. మత పెద్దలు చేత ఆనం రామనారాయణ రెడ్డి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం అక్కడినుండి ఆత్మకూరు నియోజకవర్గం లోకి వచ్చి నామినేషన్ దాఖలాలు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సత్రం సెంటర్ నుండి ర్యాలీగా ప్రచార రథం పై ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన ప్రచార రథం పై బయలుదేరడం జరిగింది. ప్రజలు మార్పు కోరుతున్నారు. మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి. రాక్షస పాలనకు చెమర గీతం పలికే సమయం ఆసన్నమైనదని ప్రతి ఓటరు మార్పుని కోరుతున్నారని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షత తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం ఆనం రామ్ నారాయణ రెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం పాలన కోసం ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వ కారణాలు అరాచకాలు రోటి మొక్కలు ఎక్కువ అయ్యారని ఆయన తెలిపారు. స్వచ్ఛమైన పాలన రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలన వస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆయన బిజెపి పార్టీ జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆనం ఆత్మకూరు అభివృద్ధి

- మండే సూరీడుని ఎదిరించారు
- వీచే వడగాల్పును ధిక్కరించారు
- వేల సైన్యమై కదిలొచ్చారు..
- ఆశయ సాధకుడుకి అండగా నిలిచారు.



**సంగం, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**

ఉమ్మడి కూటమి ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం నామినేషన్ కార్యక్రమంలో సంగం మండల టీడీపీ నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి నాయకత్వం లో వేలాది గా పాల్గొన్న సంగం మండల టీడీపీ అభిమానులు కార్యకర్తల ఆత్మకూరు నియోజకవర్గం లోని నామినేషన్ కు తరలి వెళ్లారు. ఆత్మకూరు సత్రం సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్, ఆత్మకూరు %ూా% మీదగా మున్సిపల్ ఆఫీసు వద్దకు ర్యాలీగా జరిగిన మాజీ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గారి నామినేషన్ కార్యక్రమంలో జన సంద్రం అయిన ఆత్మకూరు పట్టణం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేనా పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేనా పార్టీల నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరు ఈ నామినేషన్ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేసిన అభిమానులకు కార్యకర్తలు కు కర్నాటి రవీంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈయన ఎంత తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టుకూరు వాస్తవారెడ్డి.అభిమానులు నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి వెంట నడిచేందుకు సిద్ధంగా ఉండండి :ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి





- నియోజకవర్గాన్ని ప్యాకేజీ రాజకీయాలకు ఆజ్యం పోశారు
- ప్రజాక్షేత్రంలో బలం వైఎస్సార్సీపీకే
- సంగం పర్యాటకాభివృద్ధికి కృషి రూ.78 కోట్లు నిధులు అందచేశాం
- రానున్న రోజుల్లో రూ.64కోట్లతో అభివృద్ధి చేస్తా
- సంగంలో ఎన్నికల ప్రచారం

**సంగం, ఏప్రిల్ 22 (శ్రీచక్ర) :**


రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారద్యంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రమైన సంగంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంగంలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మన స్వాగతం పలికారు. మహిళల మంగళహారతులు, యువత కేరింతల నడుమ ఎమ్మెల్యే మేకపాటి నంగంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కడిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు ఒక సినిమా యాక్టర్ ను తీసుకొచ్చారని, అంతటితో కుదరక ఢిల్లీ పెద్దలను తీసుకొచ్చి పొత్తులు పెట్టుకుంట కూటమిగా నిలబడి ఉన్నారని, వారందరూ మరిన్ని పొత్తులు పెట్టుకునేందుకు సిద్ధమవుతూ అధికారం కోసం వస్తున్నారని అన్నారు. వీళ్లందరూ ఒక్కటై వచ్చినా ప్రజాక్షేత్రంలో ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంట ప్రజలంతా ఉన్నారన్ని ఇటీవల జరిగిన సిద్ధం, మేమంతా సిద్ధం సభలకు లక్షలాదిగా ఆయన అభిమానులు తరలివచ్చారని పేర్కొన్నారు. పొత్తుల కూటమితో వచ్చే నాయకుల మాదిరిగా నెల్లూరులో కొత్త రాజకీయాలకు తెరతీస్తున్నారని అన్నారు. ఎప్పుడూ లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో ప్యాకేజీ రాజకీయాలకు అజ్యం పోస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో నిలిచి ప్రచారం నిర్వహించి తమ పార్టీ ఇంత మంచి చేస్తుందని చెప్పుకోకుండా రాత్రిట్ల నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని ప్రలోభాలకు గురి చేసి పార్టీలో చేర్చుకుంటున్నారని, కొంత మంది నాయకులు వెళ్లినా ఎటువంటి నష్టం లేదని, ప్రజాభిమానంతో మళ్లీ వైఎస్ జగన్ సీయం కావడం తధ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఇప్పటి వరకు సంగం వంచాయతీకి రూ.78 కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు. గ్రామస్తులు కోరిన మేరకు ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు, ఆధ్యాత్మికతను విరాజిల్లేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందచేయడం జరిగిందని, సంగంలో ప్రజలు కోరిన అభివృద్ధిని సైతం అందచేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో రూ.64 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. సంగంలో సైడ్ డ్రైన్ల నిర్మాణాలకు గతంలోనే అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తే దానిని మంజూరు కానివ్వకుండా కొంత మంది గతంలో మా పార్టీలో ఉన్న నాయకులే అడ్డుకున్నారని, ఇప్పుడు వారు మన పార్టీలో లేరని ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను తప్పక పూర్తి చేస్తామని వివరించారు. సంగంలో బస్టాండ్ నిర్మాణానికి కూడా నిధులు ఉన్నాయని, నిర్మాణం చేపట్టకుండా ఆ నాయకులు మోకాలొడ్డకుండా ఉంటే చాలని అన్నారు. వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని, కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ప్రతి ఒక్కరికి సంక్షేమం కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఆనవాయితీగా పెట్టుకున్న ఏకైక సంస్థ జిపి నరసింహం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్









**రాపూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఆనవాయితీగా పెట్టుకున్న ఏకైక విద్యా సంస్థ రాపూరు జిపి నరసింహం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్. సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిపి నరసింహం విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉత్తమ మార్కులతో పాసై.. వాళ్ల రికార్డును వాళ్లే తిరగ రాశారు..షేక్ అఫ్రీద్ 578 మార్కులు, డి.నిత్యా కృతిక 575, షేక్ అనాస్ 566,షేక్ సనా 565 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించారు..550 పైన 7 మంది,500 పైగా 16 మంది విద్యార్థులు ఉత్తిర్ణత సాధించారు.. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం బొలిగర్ల శివకుమార్,బిల్లు చెంచురత్న ప్రసాద్,రమ,లక్ష్మీ శుభాకాంక్షలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా సాటిన రాపూరు మండల విద్యార్థులు

**రాపూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**



నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పదో తరగతి ఫలితాల్లో సత్తా సాటిన విద్యార్థులు గుడ్ షేఫెర్డ్ ఈఎం హైస్కూల్ రాపూరు విద్యార్థి లక్కిపోగు చికిత 600 మార్కుల గాను 589 మార్కులు మరియు మాధవ ఈఎం యూపీ స్కూల్ కాపు స్ట్రీట్ రాపూరు విద్యార్థి డి హాసిని సుధీర్ 600 మార్కుల గాను 585 మార్కులు మరియు జిపిఎన్ ఈఎంపీఎస్ కొత్తపేట స్కూల్ విద్యార్థి షేక్ అఫ్రీద్ 600 మార్కులకు 578 మార్కులు మరియు యస్ బిటి గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ రాపూరు విద్యార్థి ఏ అర్చన 600 మార్కులకు 570 మార్కులు గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ రాపూరు మోడీ బోయిన మహేష్ 600 మార్కులకు గాను 554 మార్కులు మరియు రాపూరు మండలంలోని పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు.

## తెలుగుదేశం పార్టీలోకి చేరిక



**రాపూరు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర) :**

ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని రావిగుంటపల్లి గ్రామం నుంచి చెన్ను తిరుపాలరెడ్డి దందోలు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరిక ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జెన్నీ రమణయ్య రాష్ట్ర కార్యదర్శి మరియు కొండ్లపూడి రాఘవరెడ్డి, నువ్వుల శివరామకృష్ణ, పచ్చ గల రత్నయ్య, మధు రెడ్డి %వీమీ%, నల్ల వడ్ల వెంకటరమణారెడ్డి, వేణుగోపాల్ డాక్టర్, చెన్ను పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమణ్ణామలైలో నేడు గిరి ప్రదక్షిణం

- చిత్ర పౌర్ణమి సందర్భంగా భారీ ఏర్పాట్లు

**చెన్నై,ఏప్రిల్ 22(ఆర్ఎన్ఎ):**

ఈ నెల 23వ తేదీ పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైలో గిరిప్రదక్షిణకు భారీ ఏర్పాట్లు చేశారు. అలాగే, అరుణాచలేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 25 లక్షల మంది భక్తులు రావొచ్చని జిల్లా యంత్రాంగంతో పాటు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగినట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా తిరువణ్ణామలైకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సులు నడిపేలా రవాణాశాఖ దృష్టిసారించింది. ముఖ్యంగా, రాజగోపురం ప్రవేశద్వారం నుంచి ఆలయంలోకి అడుగుపెట్టే భక్తులకు ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక దర్శనం కూడా ఏర్పాటుచేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. గిరిప్రదక్షిణ చేసేందుకు 23వ తేదీ వేకువజామున 4.16 నుంచి 24వ తేదీన తెల్లవారుజామున 5.47 గంటల వరకు శుభ సమయమని ఆలయ అధికారులు తెలిపారు. అయితే, 23వ తేదీ మంగళవారం పగటిపూట గిరి ప్రదక్షిణ చేసే భక్తులు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా, గిరిప్రదక్షిణ సాగే 14 కిలోమీటర్ల కొండ చుట్టూ గుర్తింపు కార్డులు, ముందస్తు అనుమతి పొందిన వారే అన్నదానాలు చేయాలని ఆయన కోరారు. 23వ తేదీ చిత్ర పౌర్ణమి కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 1200 బస్సులు నడిపేలా రవాణా శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం తిరువణ్ణామలై పట్టణంలో 9 తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేశారు. చెన్నై నుంచి తిరువణ్ణామలై వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులను దిండివనం బైపాస్ రోడ్డులో పార్కింగ్ చేసేలా ఏర్పాట్లుచేశారు. సేలం, తిరుపత్తూరు, ధర్మపురి, కృష్ణగిరి జిల్లాల బస్సులు చెంగం రోడ్డులో పార్కింగ్ చేసేలా, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే బస్సులు వేంగికాల అన్నా జంక్షన్ వద్ద పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే, చెన్నై, వేలూరు, విల్లుపురం ప్రాంతాల నుంచి తిరువణ్ణామలైకు నడిపే ప్రత్యేక రైళ్ళ వివరాలను సోమవారం ప్రకటించనున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ఆటోల సహా ఇతర వాహనాలను అనుమతించరని పోలీసులు తెలిపారు. దివ్యాంగులకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు వెల్లడించారు.



# శరవేగంగా విశ్వంభర షూటింగ్

## సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. 'భారీ సెట్‌లో యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ పూర్తయింది. 26 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో ఇంటర్వెల్ ఫైటింగ్ సీన్స్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం 54 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని రూపొందించారు. ఈ సన్నివేశం సినిమాకే అదనపు ఆకర్షణ కానుంది. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో దీన్ని చిత్రీకరించారు. హైలెవెల్ వీఎఫ్‌ఎక్స్‌లతో ఫాంటసీ ప్రపంచాన్ని సృష్టించారు' అని సినీ వర్గాల వెల్లడించాయి. ఇటీవల హనుమాన్ విగ్రహం వద్ద చిరు దిగిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరలైన సంగతి తెలిసిందే. ఇది సినిమాలో ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న 'విశ్వంభర' వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కానుంది. 18 ఏళ్ల తర్వాత చిరు-త్రిష ఈ సినిమా కోసం కలిసి నటిస్తుండడంతో దానిపై అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. విజువల్ ఎఫెక్ట్స్‌కి ప్రాధాన్యమిస్తూ రూపొందిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందిస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బ్జడెట్‌తో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు టాక్. చిరంజీవి కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా ఇది నిలవనుంది. ఇక దీనిలో త్రిష ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు టాక్. ఆమెతో పాటు సురభి, ఇషాచావ్లా తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## రజనీ చిత్రం ఫస్ట్ లుక్‌పై భారీ స్పందన

సూపర్‌స్టార్ రజనీకాంత్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో ఒక చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. రజనీ 171 వ సినిమాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానరుపై నిర్మాత కళానిధి మారన్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను నిర్మాణ సంస్థ విడుదల చేయగా, రజనీకాంత్ అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష స్పందనను రాబట్టుకుంది. సినిమా టైటిల్‌ను విడుదల చేయనున్నట్లు లోకేశ్ తన సోషల్ మీడియాలో తెలపడంతో నెట్టింట ఇప్పుడు ఈ వార్త బాగా హల్‌చల్ అవుతోంది. తాజాగా ఈ చిత్రంలో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం లోకేశ్ కనగరాజ్ హైదరాబాద్‌కు వచ్చి నాగార్జునకు స్టోరీ చెప్పడం, అది నచ్చి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సామాజిక మాధ్యమాల్లో న్యూస్ చక్కర్లు కొడుతోంది. దీంతో మునుపెన్నడు చూడని మల్టీస్టారర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇప్పటికే రానా, దల్కర్ సల్మాన్ ఇందులో కనిపించబోతున్నట్లు తెలుస్తుండగా ఇటీవలే సీనియర్ నటి శోభన, శృతిహాసన్ కూడా ఈ చిత్రంలో భాగమవుతునట్లు వార్తలు వినిపిస్తుండడంతో ఈ సినిమాపై రోజురోజుకు అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. కాగా నాగార్జున తాజాగా ధనుష్ హీరోగా రూపొందుతున్న కుబేరా సినిమాలోనూ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ చిత్రం టైమ్ ట్రావెల్ కథ అని కొందరు, లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్ చిత్రాలలోని రోలెక్స్‌కు రిలేటెడ్‌గా ఈ సినిమా ఉండబోతుందనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు తంగమ్ అనే పేర్ను ÷నైల్ చేసినట్లు తెలుస్తోండగా జూన్‌లో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లి ఈ ఏడాది చివరకు సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-టాన్ చేస్తున్నారు. అన్బరివు స్టంట్స్, అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. దీని తర్వాత 'ఖైదీ 2' మొదలు పెట్టనున్నట్లు గతంలో ఓ ఇంటర్వ్యూలో లోకేష్ తెలిపాడు. రజనీకాంత్ నటించిన తాజా చిత్రం ఈ వేసవిలో విడుదల కానుంది.



## రావు రమేశ్ ప్రధాన పాత్రలో మరో సినిమా

తమిళ, మలయాళ, హిందీ క్యారెక్టర్ నటులు తెలుగు పరిశ్రమను ఏలుతున్న ఈ సమయంలో తెలుగు నటులు తమ ప్రాతినిధ్యాన్ని నిలబెట్టుకోవాలంటే ఎంతో కష్టపడాలి, వైవిధ్యం చూపించాలి. అలా నిలబెట్టుకున్న నటుల్లో రావు రమేష్ ని ప్రధమంగా చెప్పకోవచ్చు. ఎంతమంది ఎన్నివిధాలుగా పోటీగా వున్నా, రావు రమేష్ తనదైన శైలిలో, తనదైన మాటలు, హావభావాలతో తెలుగు ప్రేక్షకులని రంజింపచేస్తూ, తనకుంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. అటువంటి రావు రమేష్ చిన్న పాత్రల దగ్గర నుండి, ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ నటుడిగా తెలుగు ప్రేక్షకులకి ఎంతో వినోదం పంచారు, ప్రేక్షకులకి ఎంతో దగ్గరయ్యారు. అయితే ఇప్పుడు దర్శక నిర్మాతలు రావు రమేష్ ని దృష్టిలో పెట్టుకొని కథలు రాసుకుంటూ అతన్ని ప్రధాన పాత్రలో చూపించి ప్రేక్షకులకి నూటికి నూరు శాతం వినోదాన్ని అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో మొదటి ప్రయత్నంగా 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' సినిమా పూర్తయింది, విడుదలకి సిద్ధంగా వుంది. ఇందులో రావు రమేష్ ప్రధాన పాత్ర పోషిస్తే, లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఆ సినిమా తరువాత దర్శకుడు మారుతి టీమ్ ప్రోడక్ట్ మరియు వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకొక సినిమా ఈరోజు ప్రారంభం అయింది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ ఇందులో జంటగా నటిస్తుండగా, బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకుడు, ఎ విజయ్ పాల్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా పేరు 'బ్యూటీ' అని పెట్టారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈరోజు జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీరశంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఇది ఒక ప్రేమ, కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో తెరకెక్కబోతున్న చిత్రం అని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. మే 2వ తేదీ నుండి చిత్రీకరణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సినిమాకి విజయ్ బుల్గానిన్ సంగీతం, సిద్ధం మనోహర్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. రావు రమేష్ ప్రధాన పాత్రలో ఇంకో సినిమా కూడా రేపు ప్రారంభం కానుంది. సందీప్ కిషన్ కథానాయకుడు, నక్కిన త్రినాథ రావు, దర్శకుడు. రాజేష్ దండా నిర్మాత, ఏకే ఎంటర్ టైనమెంట్స్ అధినేత అనిల్ సుంకర ఈ సినిమాలో భాగస్వామ్యం.



## శబరి నుంచి..నా చెయ్యి పట్టుకోవే పాట విడుదల

వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించగా అనిల్ కాట్జ్ దర్శకత్వం వహించారు. చిత్రం విడుదల దగ్గర పడుతుండడంతో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టుకోవే అంటూ సాగే పాటను విడుదల చేశారు. అయితే.. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందించారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడగా 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. సినిమాలో వరలక్ష్మీ శరత్ కుమార్ కుమార్తెగా నటించిన నివేక్షపై కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాటను తెరకెక్కించారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నా చెయ్యి పట్టుకోవే...' సాంగ్ విడుదలైన సందర్భంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించిందన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణగా ఉండబోతోందని.. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుందన్నారు. వరలక్ష్మీ శరత్ కుమార్ తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారని. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటయ్యన్నారు. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**